శ్రీ శంకరభగవత్పాద కృత

శ్రీసుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం



ఋషిపీఠం ప్రచురణ

శ్రీ శంకరభగవత్పాద కృత

శ్రీసుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం



ఋషిపీఠం ప్రచురణ

శ్రీ శంకర భగవత్పాద కృత

శ్రీ సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రమ్



ఏడవ ముద్రణ:
మార్గశిరం - డిశంబర్, 2021

వెల: రూ. 20/-లు

ప్రతులకు:
ఋషిపీఠం చారిటబుల్ ట్రస్ట్
ప్లాట్ నెం-1-19-46, హెచ్.ఐ.జి.ఎ-40,
డా॥ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్-500 062
ఫోన్: 040-27134557, 27132550
ఇ-మెయిల్: info@rushipeetham.org
వెబ్‌సైట్: www.rushipeetham.org

శ్రీ శంకర భగవత్పాద కృత

శ్రీ సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రమ్

సదా బాలరూపాపి విఘ్నాద్రిహన్త్రీ
మహాదన్తివక్త్రాపి పంచాస్య మాన్యా
విధీన్ద్రాదిమృగ్యా గణేశాభిధా మే
విధత్తాం శ్రియం కాపి కల్యాణమూర్తిః ॥ 1

ఎల్లపుడు బాల రూపమున నున్నను, విఘ్నపర్వతముల భేదించునదియు, గొప్ప గజముఖము గలదైనను పంచాస్యుని (సింహము - శివుడు) ఆదర పాత్రమును, బ్రహ్మ, యింద్రుడు మున్నగు వారిచే వెతుక దగినదియు గణేశుడను పేరు గల ఒకానొక మంగళరూపము నాకు సంపదను కలుగజేయు గాక !



నజానామి శబ్దం నజానామి చార్థం
నజానామి పద్యం నజానామి గద్యమ్
చిదేకా షడాస్యా హృది ద్యోతతే మే
ముఖాన్నిస్సరన్తే గిరశ్చాపి చిత్రమ్ ॥ 2

శబ్దార్థములను గాని, పద్య గద్యములను గాని నే నెఱుంగను, ఆరు ముఖములు గల యొకానొక చిద్రూపము నా మనస్సునందు ప్రకాశించుచున్నది. నా ముఖము నుండి వాక్కులు బయలుదేరు చున్నవి. ఇది యెంతయు చిత్రము !

మయూరాధిరూఢం మహావాక్యగూఢం
మనోహారిదేహం మహచ్చిత్తగేహమ్
మహీదేవదేవం మహావేదభావం
మహాదేవబాలం భజే లోకపాలమ్ ॥ 3

నెమలి నధిష్ఠించి యున్నవాడును, తత్త్వమస్యాది మహా వాక్యము లందు నిగూఢమై యున్నవాడును, మనోహరమైన దేహముగల

వాడును, మహాత్ముల చిత్తము నందు వసించువాడును, బ్రాహ్మణుల కారాధ్యుడును, వేదములచే ప్రతిపాద్యుడును, మహాదేవుని నందను డును, లోకమును రక్షించు వాడును నగు సుబ్రహ్మణ్యేశ్వరుని సేవింతును.

యదా సన్నిధానం గతా మానవా మే
భవామ్భోధిపారం గతాస్తే తదైవ
ఇతి వ్యంజయన్సిన్ధుతీరే య ఆస్తే
తమీడే పవిత్రం పరాశక్తిపుత్రమ్ ॥ 4

"నా సాన్నిధ్యమును పొందిన వెంటనే మనుజులు సంసార సాగరమును దాటుదురు" అని సూచించుచు, సముద్ర తీరముననున్న పరాదేవత యొక్క పుత్రుడగు పవిత్రుడైన సుబ్రహ్మణ్యుని స్తుతింతును.



యథాబ్ధేస్తరంగా లయం యాన్తితుంగా
స్తథైవాపదస్సన్నిధౌ సేవతాం మే
ఇతీవోర్మిపంక్తీర్నృణాం దర్శయన్తం
సదా భావయే హృత్సరోజే గుహం తమ్ ॥ 5

"పెద్దవైన సముద్ర తరంగములు లయమును పొందినట్లు నా సన్నిధానమున సేవించు జనుల యాపదలు నశించును" అని జనులకు తరంగ పంక్తులను చూపు చున్నట్లుగా నున్న ఆ కార్తికేయుని నిరంత రము నా హృదయ పద్మమున తలంతును.

గిరౌ మన్నివాసే సదా యేఽధిరూఢా
స్తదా పర్వతే రాజతే తేఽధిరూఢాః
ఇతీవ బ్రువన్గన్ధశైలాధిరూఢ
స్సదేవో ముదే మే సదా షణ్ముఖోఽస్తు ॥ 6

"నా నివాసస్థానమగు పర్వతము నెక్కిన నరులు కైలాసము నధిష్ఠించ గలరు" అని చెప్పుచున్న వానివలె గంధశైలము నధిష్ఠించియున్న ఆ షణ్ముఖ దేవుడు నాకు సంతోషమును కలిగించు గాక !

మహాంభోధితీరే మహాపాపచోరే
మునీంద్రానుకూలే సుగన్ధాఖ్య శైలే
గుహాయాం వసన్తం స్వభాసా లసన్తం
జనార్తింహరన్తం శ్రయామో గుహం తమ్ ॥ 7

మహా సాగర తీరమున గొప్ప పాపముల హరించునదియు, మునీశ్వరుల కావాసమును నగు గంధశైలమునందు, గుహయందు తన కాంతితో ప్రకాశించుచు నివసించుచున్నవాడను, జనుల బాధలను హరించు వాడను నగు కుమారస్వామిని సేవింతుము.



లసత్స్వర్ణగేహే నృణాం కామదోహే
సుమస్తోమసంఛన్నమాణిక్యమంచే
సముద్యత్సహస్రార్కతుల్యప్రకాశం
సదా భావయే కార్తికేయం సురేశమ్ ॥ 8

మనుజుల కోరికల నొసంగు కనక భవనమునందు పుష్ప సముదాయముచే గప్పబడిన రత్న పీఠముపై ఉదయించుచున్న సహస్రాదిత్యులతో సాటియైన వెలుగు గల దేవతా శ్రేష్ఠుడైన కుమారస్వామిని నిరంతరము తలంచెదను.

రణద్ధంసకే మంజులేఽత్యన్తశోణే
మనోహారి లావణ్య పీయూషపూర్ణే
మనష్షట్పదో మే భవక్లేశతప్తః
సదా మోదతాం స్కన్ద ! తే పాదపద్మే ॥ 9

ఓ కుమారస్వామీ ! సంసారము నందలి కష్టములచే తపింపజేయబడిన నా మనస్సనెడి తుమ్మెద – శబ్దించుచున్న అందెలతో మనోహరమై మిక్కిలి యెఱ్ఱనై, మనోహరమైన లావణ్యామృతముతో నిండియున్న నీ పాదపద్మమునందు నిరంతరము ఆనందించు గాక!



సువర్ణాభదివ్యామ్బరైర్భాసమానాం
క్వణత్కింకిణీమేఖలాశోభమానామ్
లసద్ధేమపట్టేన విద్యోతమానాం
కటిం భావయే స్కన్ద ! తే దీప్యమానామ్ ॥ 10

ఓ కుమారస్వామీ ! బంగారము వంటి కాంతి గల దివ్య వస్త్రముల తోను, శబ్దించుచున్న చిరు గంటలు గల మొలనూలుతోను, ప్రకాశించు చున్న బంగారపు పట్టెతోను, ప్రకాశించుచున్న నీ యొక్క కటి ప్రదేశమును ధ్యానింతును.

పులిన్దేశకన్యా ఘనాభోగతుంగ
స్తనాలింగనాసక్త కాశ్మీరరాగమ్
నమస్యామ్యహం తారకారే! తవోర
స్స్వభక్తావనే సర్వదా సానురాగమ్ ॥ 11

తారకాసురుని సంహరించిన సుబ్రహ్మణ్య దేవా ! పులింద కన్య యగు వల్లీదేవి యొక్క ఉన్నతములైన ఔమ్ముల యాలింగనముచే లగ్నమైన కుంకుమచే నెఱ్ఱనైనదియు, నిజ భక్తుల రక్షణమున నెల్లప్పుడు ఆసక్తిగల నీ వక్షస్థలమును నమస్కరింతును.

విధౌ క్లుప్తదణ్డాన్స్వలీలా ధృతాణ్డా
న్నిరస్తేభశుండాన్ద్విషత్కాలదణ్డాన్
హతేన్ద్రారిషండాన్ జగత్త్రాణశౌండా
న్సదా తే ప్రచణ్డాన్ శ్రయే! బాహుదణ్డాన్ ॥ 12

ఓ స్వామీ ! కర్తవ్యాచరణమున శిక్షితములును, అనాయాసముగ ధరింపబడిన బ్రహ్మాండములు గలవియు, గజ తుండముల నిరసించు చున్నవియు, విరోధులకు కాలదండముల వంటివియు, రాక్షస సముదా యముల పరిమార్చినవియు జగద్రక్షణ సమర్థములును భయంకరము లును నగు నీ బాహుదండములను నాశ్రయింతును.

సదా శారదాష్షణ్మృగాంకా యది స్యుః
సముద్యన్త ఏవస్థితాశ్చేత్సమన్తాత్
సదా పూర్ణబిమ్బాః కలంకైశ్చ హీనా
స్తదా త్వన్ముఖానాం బ్రువే స్కన్ద! సామ్యమ్ ॥ 13

ఓ కుమారస్వామీ! చంద్రులు ఎల్లపుడును శరచ్చంద్రులు గను, ఆరు సంఖ్యగలవారుగను, ఉదయించుచున్నవారుగను, పూర్ణబింబోపేతులుగను, కళంక శూన్యులుగను నుందురేని అపుడు నీ ముఖములతో పోలికను చెప్పుదును.

స్ఫురన్మన్దహాసైస్సహంసాని చంచ
త్కటాక్షావలీ భృఙ్గసంఘోజ్జ్వలాని
సుధాస్యన్దిబిమ్బాధరాణీశసూనో !
తవా లోకయే షణ్ముఖాంభోరుహాణి ॥ 14



ఓ శివకుమారా! చిరు నవ్వుల నెడి హంసలతోను క్రీగంటి చూపుల నెడి తుమ్మెదలతోను ప్రకాశించుచున్నవియు, అమృతము స్రవించు దొండపండువంటి పెదవులతో నొప్పారు నీయొక్క ఆరుముఖములనెడి పద్మములను దర్శింతును.

విశాలేషు కర్ణాన్తదీర్ఘేష్వజస్రం
దయాస్యన్దిషు ద్వాదశ స్వీక్షణేషు
మయీషత్కటాక్షస్సకృత్పాతిత శ్చే
ద్భవేత్తే దయాశీల ! కా నామ హానిః ॥ 15

దయాశీలుడా ! విశాలములను, కర్ణాంత పర్యంత దీర్ఘములును నగు నీ యొక్క పన్నెండు నేత్రములు దయను వర్షించుచుండగా, నీ మంద కటాక్షము నాపై నొక పర్యాయము ప్రసరింప జేసెదవేని నీకు హాని యేమి ?

సుతాంగోద్భవో మేఽసి జీవేతి షడ్ధా
జపన్మన్త్రమీశో ముదా జిఘ్రతే యాన్
జగద్భారభృద్భ్యో జగన్నాథ ! తేభ్యః
కిరీటోజ్జ్వలేభ్యో నమో మస్తకేభ్యః ॥ 16

కుమారా ! చిరంజీవ! అని ఆరు పర్యాయము లుచ్చరించి శివుడు ఆఘ్రాణించు ననియు, జగద్భారమును నిర్వహింప సమర్థములును, కిరీటములచే ప్రకాశించుచున్న నీ తలలకు ఓ జగన్నాథా! నమస్కారము.



స్ఫురద్రత్నకేయూరహారాభిరామ
శ్చలత్కుణ్డల శ్రీలసద్గండభాగః
కటౌ పీతవాసాః కరే చారుశక్తిః
పురస్తా న్మమాస్తాం పురారేస్తనూజః ॥ 17

మణిమయ కేయూరములతోను, ముత్యాల హారములతోను మనోహరమైన వాడును, చలించుచున్న కుండల కాంతిచే ప్రకాశించు చెక్కిళ్ళు గలవాడును, నడుమున పీత వస్త్రము, హస్తమున మనోహర మగు శక్తియు గల శివనందనుడగు కుమారస్వామి నా ముందు ఉండుగాక !

ఇహా యాహి! వత్సేతి హస్తాన్ప్రసార్యా
హ్వయత్యాదరాచ్ఛంకరే మాతురంకాత్
సముత్పత్య తాతం శ్రయన్తం కుమారం
హరాశ్లిష్టగాత్రం భజే బాలమూర్తిమ్ ॥ 18

"బిడ్డా! ఇటు రమ్ము" అని చేతులను చాచి ఆదరముతో శంకరుడు పిలుచుచుండగా తల్లి యొడినుండి దూకి తండ్రి నాశ్రయించి వానిచే కౌగలించు కొనబడిన శరీరము గల బాలసుబ్రహ్మణ్యమూర్తిని సేవింతును.

కుమారేశసూనో! గుహ! స్కన్ద! సేనా
పతే! శక్తిపాణే! మయూరాధిరూఢ!
పులిన్దాత్మజాకాన్త! భక్తార్తిహారిన్!
ప్రభో! తారకారే! సదా రక్ష! మాం త్వమ్ ॥ 19

కుమారస్వామీ ! ఈశపుత్రా! గుహా! స్కందా! దేవసేనాపతీ! శక్తి యను ఆయుధము హస్తమునందు గలవాడా! నెమలి నెక్కినవాడా! వల్లీ నాథా! భక్తుల బాధల తీర్చునట్టి ప్రభూ! తారకాసురుని సంహరించిన సుబ్రహ్మణ్యా! నన్నెల్లపుడు రక్షించుము!

ప్రశాన్తేన్ద్రియే నష్టసంజ్ఞే విచేష్టే
కఫోద్గారివక్త్రే భయోత్కంపిగాత్రే
ప్రయాణోన్ముఖే మయ్యనాథే తదానీం
ద్రుతం మే దయాలో! భవాగ్రే గుహ! త్వమ్॥ 20



ఇందియములు చేష్టలుడిగి, స్పృహతప్పి, ముఖము కఫమును గ్రక్కుచుండ, శరీరము భయముచే కంపించుచుండ దిక్కులేక నేను ప్రాణ ప్రయాణమునకు సిద్ధుడనై యుండగా దయా స్వభావము గల కుమారస్వామీ! నీవు నా యెదుట నుందువు గాక !

కృతాన్తస్య దూతేషు చణ్డేషు కోపా
ద్దహ చ్ఛిన్ధి భిన్ధీతి మాం తర్జయత్సు
మయూరం సమారుహ్య మాభైరితిత్వం
పురః శక్తిపాణిర్మమా యాహి! శీఘ్రమ్ ॥ 21

భయంకరులైన యమదూతలు కోపముతో “కాల్చుము! భేదించుము” అని బెదిరించుచుండగా శీఘ్రముగ నీవు నెమలి నెక్కి, శక్తిని చేతగొని నా యెటకు రమ్ము !



ప్రణమ్యా సకృత్పాదయోస్తే పతిత్వా
ప్రసాద్య ప్రభో! ప్రార్థయేఽనేకవారమ్
నవక్తుం క్షమోఽహం తదానీం కృపాబ్ధే!
నకార్యాన్తకాలేమనాగప్యుపేక్షా ॥ 22

కృపా సముద్రుడా ! ప్రభో! అనేక పర్యాయములు నీ పాదములపై బడి నమస్కరించి బ్రతిమాలుకొని ప్రార్థించుచున్నాను. ఆపుడు నేను మాట్లాడజాలను. నా ఆవసాన కాలమునందు ఏ మాత్రమును ఉపేక్షింపకుము!

సహస్రాణ్డభోక్తా త్వయా శూరనామా
హతస్తారకస్సింహవక్త్రశ్చ దైత్యః
మమాన్తర్హృదిస్థం మనఃక్లేశమేకం
న హంసి ప్రభో! కిం కరోమి క్వ యామి? ॥ 23

ఓ ప్రభో! నీచే అనేక బ్రహ్మాండముల కబళించిన శూరుడను పేరుగల తారకుడు, సింహ ముఖుడు అను రాక్షసులు చంపబడిరి. నా హృదయా న్తరాళమున నున్న మానసికబాధ నొక్క దానిని నీవేల నశింపజేయవు ? ఏమి చేయుదును ? ఎచటికి పోదును ?

అహం సర్వదా దుఃఖభారావసన్నో
భవాన్దీనబన్ధుస్త్వదన్యం నయాచే
భవద్భక్తిరోధం సదా క్లుప్తబాధం
మమాధిం ద్రుతం నాశయో మాసుత! త్వమ్ ॥ 24

పార్వతీ నందనా! నేనెల్లపుడు దుఃఖ భారముచే క్రుంగితిని, నీవు దీనులకు బన్ధువు. నీ కంటె నితరుని ప్రార్థించను. నీ భక్తికి ఆటంకమైనదియు, ఎల్లప్పుడు బాధలతో నిండినదియు నగు నా మానసిక వ్యధను నీవు నశింపజేయుము.

అపస్మార కుష్ఠ క్షయార్శః ప్రమేహ
జ్వరోన్మాద గుల్మాది రోగా మహాన్తః
పిశాచాశ్చ సర్వే భవత్పత్రభూతిం
విలోక్య క్షణాత్తారకారే! ద్రవన్తే ॥ 25

తారకాసురవైరీ! స్మృతి తప్పుట, కుష్ఠు, క్షయ, మూలరోగము, ప్రమేహము, జ్వరము, చిత్తచాంచల్యము, గుల్మములు మొదలగు గొప్ప రోగములు, సమస్త పిశాచములు నీ ఆలయంలో (తిరుచ్చం దూరు) లభించే పత్రవిభూతిని చూచిన క్షణకాలములో తొలగి పోవును.

దృశి స్కన్దమూర్తి శ్శ్రుతౌ స్కన్దకీర్తి
ర్ముఖే మే పవిత్రం సదా తచ్చరిత్రమ్
కరే తస్య కృత్యం వపుస్తస్య భృత్యం
గుహే సన్తు లీనా మమాశేషభావాః ॥ 26

నా దృష్టియందు కుమారస్వామి యాకృతియు, నా చెవియందు వాని కీర్తియు, నా ముఖమునందు ఎల్లప్పుడు పవిత్రమైన ఆ కుమార స్వామి చరితము, నా చేతియందు వానికి సంబంధించిన కృత్యము, నా శరీరమున వాని దాస్యము ఈ విధముగ మదీయ సమస్త భావ ములు కుమార స్వామియందు లీనములగుగాక!

మునీనాముతాహో నృణాం భక్తిభాజా
మభీష్టప్రదాస్సన్తి సర్వత్ర దేవాః
నృణామన్త్యజానామపి స్వార్థదానే
గుహాద్దేవమన్యం నజానే నజానే ॥ 27

మునులకు గాని లేక భక్తి పరులగు నరులకు గాని వాంఛితముల నొసంగు దేవులంతట గలరు. కాని అంత్యవర్ణ సంజాతులగు మానవు లకు గూడ నిజాభీష్టముల నొసంగుటయందు కుమారస్వామి కంటె వేరు దైవమును నేనెఱుంగను. నే నెఱుంగను.





కలత్రం సుతా బన్ధువర్గః పశుర్వా
నరోవాథ నారీ గృహే యే మదీయాః
యజన్తో నమన్తః స్తువన్తో భవన్తం
స్మరన్తశ్చ తే సన్తు సర్వే కుమార! ॥ 28

ఓ కుమారస్వామీ! నా భార్య, బిడ్డలు, బంధువులు, పశువు గాని మా ఇంటియందున్న నా సంబంధమైనవారు మగవాడుగాని, ఆడదిగాని, అందరు నిన్ను పూజించువారుగను, నీకు నమస్కరించు వారుగను, నిన్ను స్తుతించువారుగను, నిన్ను స్మరించువారుగను నుందురుగాక !

మృగాః పక్షిణో దంశకా యే చ దుష్టా
స్తథా వ్యాధయో బాధకా యే మదంగే
భవచ్ఛక్తి తీక్ష్ణాగ్రభిన్నాస్సుదూరే
వినశ్యన్తు తే చూర్ణితక్రౌఞ్చశైల ! ॥ 29

క్రౌంచ పర్వతమును చూర్ణము చేసిన కుమారస్వామీ! నా శరీరమును బాధించు మృగములు గాని, పక్షులు గాని, దుష్టములైన అడవి యీగలు గాని, వ్యాధులు గాని, నీదగు శక్తియనెడి ఆయుధము యొక్క వాడియైన కొనచే భేదింప బడినవై మిక్కిలి దూరముగ నశించు గాక!

జనిత్రీ పితా చ స్వపుత్రాపరాధం
సహేతే న కిం దేవసేనాధినాథ !
అహం చాతిబాలో భవాన్ లోకతాతః
క్షమస్వాపరాధం సమస్తం మహేశ! ॥ 30

దేవసేనాపతీ! తల్లిగాని, తండ్రిగాని తన బిడ్డ యొక్క అపరాధమును క్షమింపరా? నేను మిక్కిలి బాలుడను. నీవు లోకపితవు. కావున మహాప్రభూ! నా సమస్తాపరాధమును క్షమింపుము!

నమః కేకినే శక్తయే చాపి తుభ్యం
నమశ్ఛాగ! తుభ్యం నమః కుక్కుటాయ
నమస్సిన్ధవే సింధుదేశాయ తుభ్యం
పునః స్కన్దమూర్తే! నమస్తే నమోస్తు ॥ 31

కుమారస్వామీ! నీ వాహన మగు నెమలికి, నీ యాయుధమగు శక్తికి, నీకు, నీ మేకపోతునకు, నీ ధ్వజమగు కోడికి నమస్కారము. నీవు వసించు సింధు దేశమునకు, సముద్రమునకున్ను నమస్కారము. తిరిగి నీకు నమస్కారము.

జయానన్దభూమ ఞ్జయాపారధామ
ఞ్జయామోఘకీర్తే! జయానందమూర్తే!
జయానన్దసిన్ధో! జయాశేషబన్ధో!
జయ! త్వం సదా ముక్తిదానేశసూనో! ॥ 32

ఆనందాతిశయము గలవాడా ! గొప్ప తేజస్సు గలవాడా! గొప్ప యశస్సు గలవాడా! ఆనందరూపుడా! ఆనంద సముద్రుడా! ఎల్ల వారికి బంధువైన వాడా! ఎల్లపుడు మోక్ష మొసంగు శివకుమారా! నీవు సర్వోత్కర్షచే నొప్పుదువు గాక !



భుజంగాఖ్య వృత్తేన క్లుప్తం స్తవం యః
పఠేద్భక్తి యుక్తో గుహం సంప్రణమ్య
స పుత్రాన్కలత్రం ధనం దీర్ఘమాయు
ర్లభేత్స్కన్దసాయుజ్యమన్తే నరస్సః ॥ 33

ఎవడు భక్తితో సుబ్రహ్మణ్యేశ్వరుని నమస్కరించి భుజంగ వృత్తముతో నున్న యీ స్తవమును పఠించునో ఆ మనుజుడు భార్యను, బిడ్డలను, ధనమును దీర్ఘాయువును పొంది అంత్యకాలమున స్కంద సాయుజ్యము నొందు గాక !

శ్రీ సుబ్రహ్మణ్య షోడశ నామ స్తోత్రమ్

అస్య శ్రీ సుబ్రహ్మణ్యషోడశనామస్తోత్రమహామంత్రస్య అగస్త్యో భగవానృషిః అనుష్టుప్ఛన్దః సుబ్రహ్మణ్యో దేవతా మమేష్టసిద్ధ్యర్థే జపే వినియోగః.



ధ్యానమ్

షడ్వక్త్రం శిఖివాహనం త్రిణయనం చిత్రామ్బరాలంకృతం
శక్తిం వజ్రమసిం త్రిశూలమభయం ఖేటం ధనుశ్చక్రకమ్,
పాశం కుక్కుటమంకుశం చ వరదం హస్తైర్దధానం సదా
ధ్యాయేదీప్సితసిద్ధిదం శివసుతం స్కన్దం సురారాధితమ్. 1

ప్రథమో జ్ఞానశక్త్యాత్మా ద్వితీయః స్కన్ద ఏవ చ,
అగ్నిగర్భస్తృతీయస్తు బాహులేయశ్చతుర్థకః. 2

గాంగేయః పంచమః ప్రోక్తః షష్ఠశ్శరవణోద్భవః,
సప్తమః కార్తికేయశ్చ కుమారశ్చాష్టమస్తథా. 3

నవమః షణ్ముఖః ప్రోక్తః తారకారిః స్మృతో దశ,
ఏకాదశశ్చ సేనానీః గుహో ద్వాదశ ఏవ చ. 4

త్రయోదశో బ్రహ్మచారీ శివతేజశ్చతుర్దశః,
క్రౌంచదారీ పంచదశః షోడశశ్శిఖివాహనః. 5

షోడశైతాని నామాని యో జపేద్భక్తిసంయుతః,
బృహస్పతి సమో బుద్ధ్యా తేజసా బ్రహ్మణస్సమః. 6

కన్యార్థీ లభతే కన్యాం జ్ఞానార్థీ జ్ఞానమాప్నుయాత్,
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ ధనమశ్నుతే. 7
యద్యత్ప్రార్థయతే మర్త్యః తత్సర్వం లభతే ధ్రువమ్.

శ్రీ సుబ్రహ్మణ్యాష్టకమ్

హే స్వామినాథ కరుణాకర దీనబంధో,
శ్రీపార్వతీశముఖపంకజపద్మబంధో,
శ్రీశాదిదేవగణపూజిత పాదపద్మ
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 1

దేవాదిదేవనుత దేవగణాధినాథ
దేవేంద్రవంద్యమృదుపంకజమంజుపాద,
దేవర్షినారదమునీంద్రసుగీతకీర్తే
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 2

నిత్యాన్నదాననిరతాఖిలరోగహారిన్,
తస్మాత్ప్రదానపరిపూరితభక్తకామ,
శ్రుత్యాగమప్రణవవాచ్యనిజస్వరూప
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 3



క్రౌంచాసురేంద్రపరిఖండనశక్తిశూల,
పాశాదిశస్త్రపరిమండితదివ్యపాణే,
శ్రీకుండలీశధరతుండ శిఖీంద్రవాహ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్. 4

దేవాదిదేవరథమండలమధ్యవేద్య,
దేవేంద్రపీఠనగరం దృఢ చాపహస్తమ్,
శూరం నిహత్య సురకోటిభిరీడ్యమానం
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 5



హారాదిరత్నమణియుక్తకిరీటహార,
కేయూరకుండలలసత్కవచాభిరామ,
హే వీరతారకజయామరబృందవంద్య
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 6

పంచాక్షరాదిమనుమంత్రిత గాంగతోయైః
పంచామృతైః ప్రముదితేంద్రముఖైర్మునీంద్రైః,
పట్టాభిషిక్తహరియుక్తపరాసనాథ
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 7

శ్రీకార్తికేయకరుణామృతపూర్ణదృష్ట్యా
కామాదిరోగ కలుషీకృతదుష్టచిత్తమ్,
సిక్త్వాతు మామవ కళాధరకాంతికాంత్యా
వల్లీసనాథ మమ దేహికరావలంబమ్. 8

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమాః,
తే సర్వే ముక్తిమాయాంతి సుబ్రహ్మణ్యప్రసాదతః. 9
సుబ్రహ్మణ్యాష్టకమిదం ప్రాతరుత్థాయ యః పఠేత్,
కోటిజన్మకృతం పాపం తత్ క్షణాదేవ నశ్యతి. 10

ఇతి శ్రీ సుబ్రహ్మణ్యాష్టకమ్

శ్రీఆది శంకర కృత

సుబ్రహ్మణ్య భుజంగస్తోత్రమ్ -2



భజేఽహం కుమారం భవానీకుమారం
గళోల్లాసిహారం నమత్సద్విహారమ్।
రిపుస్తోమపారం నృసింహావతారం
సదానిర్వికారం గుహం నిర్విచారమ్॥ 1

పార్వతికి కుమారుడైన (సనత్) కుమారుని, కంఠమున మెరయు హారముగల వానిని, వినీతులైన సజ్జనులందు విహరించువానిని, శత్రు సమూహము (కామక్రోధాదులకు)నకు ఆవలివానిని, (అవతరించుచునే దుష్టశిక్షణ, భక్తపరిపాలన చేసిన) నృసింహావతారుని, వికారములకు (చాపల్యమునకు) లోనుకానివానిని, దహరాకాశ రూపుని, ('కేన కం పశ్యేత్' అను శ్రుతి చెప్పినట్లు) బ్రహ్మాభావ మందుండు వానిని ఎల్లప్పుడూ నేను భక్తిని పొందియున్నాను / సేవించుచున్నాను.

నమామీశపుత్రం జపాశోణగాత్రం
సురారాతిశత్రుం రవీంద్వగ్నినేత్రమ్।
మహాబర్హిపత్రం శివాస్యాబ్జమిత్రం
ప్రభాస్వత్ కళత్రం పురాణం పవిత్రమ్॥ 2

సమస్తమును నియమించు ఈశ్వరుని పుత్రుని, మందారపుష్పము వంటి ఎర్రనైన మేనిఛాయ గలవానిని, దేవతలకు శత్రువులైన రాక్షసులకు శత్రువైనవానిని, సూర్య, చంద్ర, అగ్నులు కన్నులుగా గల వానిని, గొప్పదైన నెమలి (వాహనముగా)కలవానిని, పార్వతి ముఖపద్మమును వికసింపజేయు సూర్యునివంటివానిని, ప్రకాశించు భార్యలతో నొప్పువానిని, ప్రాతవాడైననూ క్రొత్తగా కనపడువానిని, పవిత్రుడైన వానిని కొలుచుచున్నాను.



అనేకార్కకోటిప్రభావజ్జ్వలంతం
మనోహారిమాణిక్యభూషోజ్జ్వలం తమ్
శ్రితానామభీష్టం నిశాంతం నితాంతం
భజేషణ్ముఖం తం శరచ్చంద్రకాంతమ్ 3

అనేక కోట్ల సూర్యులకాంతివలె మిక్కిలి ప్రకాశించువానిని, మనస్సు నాకట్టుకొను కెంపులు పొదిగిన నగలతో మెరయువానిని, ఆశ్రయించినవారికి (ఆయన ఇచ్చునవికాక ఆయనే) ఇష్టుడైనవానిని, (అజ్ఞానమను) చీకటిని అంతము చేయువానిని, శరత్కాలపు చంద్రుని వలె మనస్సును అపహరించువానిని, ఆరుముఖములవాని నెల్లప్పుడు సేవించుచున్నాను.

కృపావారికల్లోలభాస్వత్కటాక్షం
విరాజన్మనోహారిశోణాంబుజాక్షమ్
ప్రయోగ ప్రదాన ప్రవాహైక దక్షం
భజేకాంతికాంతం ప(వ)రస్తోమరక్షమ్ 4

ఎగసిపడు దయాసముద్రమనదగు క్రీగంటి చూపులచే ప్రకాశించు, ఎర్రతామరలవలె మెరయుచూ ఆకట్టుకొను కన్నులు గల, మిక్కిలి గొప్పదగు యోగము(ను) ప్రసాదించుటను ప్రవహింప చేయుటలో సమర్థుని (ఒక్కసారి అనుగ్రహించి ఊరుకొనుడు. ఇచ్చిన యోగమును వీడకుండా నిలుపుకునేటట్లు చేసేవానిని) కాంతికే మనోహరుని, అధికమై సమూహములను కాపాడువాని (తనచే కాపాడబడేవారు హెచ్చు సంఖ్యలో నున్నవాడు) లేదా శ్రేష్ఠులైన వారి సమూహమును కాపాడువానిని (కొలుమను).

సుకస్తూరిసింధూరభాస్వల్లలాటం
దయాపూర్ణచిత్తం మహాదేవపుత్రమ్
రవీందూల్లసద్రత్నరాజత్కిరీటం
భజే క్రీడితాకాశగంగాద్రికూటమ్ 5

సొంపైన కస్తూరి, సింధూరములచే మెరయు నుదురుగల, దయతో నిండిన మనస్సుగల, (అందరూ దేవుళ్ళైతే (శివుడొక్కడే) ఆయనొక్కడే మహాదేవుడు) అందరికన్న అధికుడైన (గొప్పవాడైన దేవుని యొక్క కుమారుని, సూర్యచంద్రులవలె ప్రకాశించు రత్నములతో పొదగబడిన కిరీటము గలవానిని, ఆకాశగంగతో, పర్వతశిఖరము లతో ఆడుకొనినవానిని కొలుచుచును.

సుకుంద ప్రసూనావళీ శోభితాంగం
శరత్పూర్ణచంద్ర ప్రభాకాంతికాన్తమ్
శిరీషప్రసూనాభిరామం భవం తం
భజే దేవసేనాపతి వల్లభం తమ్. **6**

చక్కని మొల్లమొగ్గలచే శోభిల్లు శరీరముగల, శరత్కాల మందలి పున్నమినాటి పూర్ణచంద్రుని కాంతి వంటి కాంతితో మనస్సునా కర్షించు, దిరిసెన పవ్వువలె సుకుమారుడైన (సుగుణసాకారమూర్తియై) వ్యక్తస్వరూపుడైనవానిని, దేవతలసైన్యమునకు అధిపతియగువానిని, దేవసేనకు భర్తయగువానిని, ప్రియతముడైన వానిని కొలుచు కొందును.



సులావణ్య సత్సూర్యకోటిప్రతీకం
ప్రభుం తారకారిం ద్విషడ్బాహుమీశమ్,
నిజాంకప్రభాదివ్యమానాపదీశం
భజే పార్వతీప్రాణపుత్రం సుకేశమ్. **7**

మంచి అందముగలిగి కోటి సూర్యులొక్కటై వెలుగొందుచున్నట్లు వానికి గుర్తుగా నున్న, ప్రభువైన, తారకుడను రాక్షసునకు శత్రువైన పన్నెండు భాహువులుగల, అందరినీ తన అదుపులో నుంచుకొనగల, శివుని ఒడియందుండి తన కాంతిచే ఆయనను వెలుగొందునట్లు చేయుచున్న పార్వతికి ప్రాణమైన కుమారుని, చక్కని తలకట్టు (తల వెంట్రుకలు) కలవానిని సేవింతును.



అజం సర్వలోకప్రియం లోకనాథం
గుహం శూరపద్మాదిదంభోళిధారమ్
సుచారుం సునాసాపుటం సచ్చరిత్రం
భజే కార్తికేయం సదా బాహులేయమ్. **8**

పుట్టుకలేని వానిని అన్ని లోకములందున్నవారికి / అందరకూ ప్రియమైన, ప్రపంచమునకు ప్రభువైన, లోపలివానిని (హృదయ కుహరము దహరాకాశము స్వరూపముగా గలవానిని) శూరపద్ముడనే రాక్షసునకు వజ్రాయుధపుటంచు వంటి వానిని, చక్కదనముచే తీర్చి దిద్దినట్లున్న వానిని, చక్కగా అమర్చినట్లున్న ముక్కుపుటము గలవానిని (కోటేరులాంటి ముక్కుగలవాని), చక్కని నడవడిగలవానిని, కృత్తికల (నక్షత్రముల) బిడ్డను, పెక్కుమంది తల్లులు గల వానిని, ఎల్లవేళలా సేవింతును.

శరారణ్యసంభూతమింద్రాదివంద్యం
ద్విషడ్బాహుసంఖ్యాయుధశ్రేణిరమ్యమ్,
మరుత్సారథిం కుక్కుటేశం సుకేతుం
భజే యోగిహృత్పద్మమధ్యాధివాసమ్. **9**

రెల్లుగట్టి (అడవి) సమూహమున జన్మించిన, ఇంద్రుడు మొదలైన వారిచే నమస్కరించదగిన, పన్నెండు చేతుల సంఖ్యకు తగిన ఆయుధ ములతో అందమైన, వాయుదేవునకు సారథ్యము నెరపు, కోడికి ప్రభువైన, చక్కని పతాకముగల, యోగుల హృదయములను పద్మముల నడుమ అధిష్ఠించియుండువానిని భజింతును.

విరించీంద్ర, వల్లీశ, దేవేశ ముఖ్య,
ప్రశస్తామరస్తోమ సంస్తూయమాన
దిశ త్వం దయాళో శ్రియం నిశ్చలాం మే
వినా త్వాం గతిః కా ప్రభో మే ప్రసీద. **10**

బ్రహ్మకు ప్రభువైన వాడా! వల్లీపతీ! దేవతలకు నాయకులైన

వారిలో ముఖ్యమైన వాడా! ప్రశంసించదగిన దేవసమూహములచే బాగుగా స్తుతింపబడు వాడా! దయామయా! ప్రభూ! నాకు నీవు స్థిరమైన సంపదనిమ్ము.

నీవు గాక నాకు దిక్కెవరు? ప్రసన్నుడవగుము.

పదాంభోజసేవా సమాయాత బృందారక శ్రేణికోటీర
భాస్వల్లలాటం।
కలత్రోల్లసత్పార్శ్వయుగ్మం వరేణ్యం భజే దేవమాద్యంత-
హీన ప్రభావమ్॥ 11

(తన) పద్మముల వంటి పాదములను సేవించుటకై వచ్చిన దేవతల కిరీటములచే (అందలి మణులచే) ప్రకాశించునుదురుగల, ఇరుప్రక్కల తన దేవేరులతో ప్రకాశించు, మిక్కిలి కోరదగిన, మొదలు తుదిలేని మహిమగల దేవుని సేవింతును.



భవాంబోధి మధ్యే తరంగే పతంతం ప్రభో మాం
సదా పూర్ణదృష్ట్యా
సమీక్ష్య, భవద్భక్తినావోద్ధరత్వం దయాళో సుగత్యంతరం
నాస్తి దేవ ప్రసీద. 12

సంసారమను సముద్రముమధ్య అలలో పడుచున్న నన్ను నిండుచూపుతో బాగుగా చూచి, దయామయుడా! ప్రభూ! నీవు నీ భక్తియను నావతో పైకి తీయుము. దేవా! దానికి మించిన చక్కని మరియొక గతి లేదు. ప్రసన్నుడవగుము.

గలే రత్నభూషం తనౌ మంజువేషం కరే జ్ఞానశక్తిం
ధరస్మేరమాస్యే,
కటిన్యస్తపాణిం శిఖిస్థం కుమారం భజేహం గుహాదన్య-
దైవం న మన్యే 13

మెడయందు రత్నాలహారము, శరీరమున ఆకట్టుకొనువేషమును, చేతియందు జ్ఞానశక్తిని, ముఖమున చిరునవ్వును, నడుముననుం



చుకొన్న చేయి గలిగిన, నెమలిపైనున్న కుమారస్వామిని నేను సేవింతును. 'గుహుని' కన్న వేరు దైవమును తలచను.

దయాహీనచిత్తం పరద్రోహవృత్తిం సదాపాపశీలం
గురోర్భక్తిహీనమ్।
అనన్యావలంబం భవన్నేత్రపాత్రం కృపాశీల మాం భో
పవిత్రం కురు త్వమ్॥ 14

మనసున దయలేని, ఇతరులకు ద్రోహము చేయుటయే వృత్తిగా గల ఎల్లప్పుడూ పాపపు నడవడిగల, గురువుయందు భక్తిలేని, వేరొకరిని పట్టుకొనని, 'కృప' యే నడవడికగా గల ఓ దేవా! నన్ను నీ చూపు పడుటకు యోగ్యునిగా, పవిత్రునిగా చేయుము.

మహాసేన గాంగేయ వల్లీసహాయ ప్రభో తారకారే
షడాస్యామరేశ
సదా పాయసాన్నప్రియస్త్వం గుహేతి స్మరిష్యామి భక్త్యా
కదాహం విభో త్వామ్. 15

గొప్పసైన్యముకలవాడా! గంగకు కుమారుడా! వల్లికి తోడైనవాడా! ప్రభూ! తారకాసురునికి శత్రువైనవాడా! ఆరు ముఖముల వాడా! దేవతలకు నాయకుడా! పాయసాన్నమును ఇష్టపడువాడా! గుహుడా! ప్రభూ! అని ఎల్లప్పుడూ నిన్నెప్పుడు స్మరింతునో కదా!

ప్రతాపస్యబాహోర్నమద్వీరబాహో, ప్రభో కార్తికేయేష్ట
కామప్రదేతి.
యదా యే పఠంతో , భవంతం తదైవ ప్రసన్నస్తు తేషాం
బహుశ్రీర్దదాసి. 16

నీ బాహువుల ప్రతాపమునకు నమస్కరించు వీరులుగల బాహువులున్నవాడా! ప్రభూ! కృత్తికలకు కుమారుడైన వాడా! ఇష్టమైన కోర్కెలను తీర్చువాడా! అని నిన్నుగూర్చి ఎవరు ఎప్పుడు చదువుదురో (స్తుతింతురో) అప్పుడే వారికి ప్రసన్నుడవై అధికమైన సంపదనిచ్చుచున్నావు.

అపారాతిదారిద్ర్యవారాశిమధ్యే
భ్రమంతం జవగ్రాహపూర్ణే నితాంతమ్
మహోసేన మాముద్ధర త్వం కటాక్షా-
వలోకేన కించిత్ప్రసీద ప్రసీద. 17

ఎల్లప్పుడూ వేగముగా నోటకరచుకొను మొసళ్ళతో నిండిన, ఒడ్డులేని, మిక్కిలి దరిద్రమను సముద్రము మధ్య తిరుగుచున్న నన్ను ఓ మహోసేనా! నీవు క్రీగంటి చూపుతో ఉద్ధరించుము. కొద్దిగా ప్రసన్నుడవగము. ప్రసన్నుడవగుము.

స్థిరాం దేహి భక్తిం భవత్పాదపద్మే, శ్రియం నిశ్చలాం
దేహి మహ్యం కుమార,
గుహోచంద్రతారం సువంశాభివృద్ధిం కురు త్వం
ప్రభో మే మనః కల్పసాల 18



ప్రభూ! నా మనస్సుకు కల్పవృక్షము వంటివాడా! ఓ కుమారస్వామీ! గుహా! నాకు నీ పద్మములవంటి పాదములందు స్థిరమైన భక్తినిమ్ము. శాశ్వతముగానుండు సంపదనిమ్ము. చంద్రుడు నక్షత్రములు ఉన్నంతవరకు చక్కనైన వంశము అభివృద్ధి చెందునట్లు చేయుము.

నమస్తే నమస్తే మహోశక్తి పాణే,
నమస్తే నమస్తే లసద్వజ్రపాణే,
నమస్తే నమస్తే కటిన్యస్తపాణే,
నమస్తే నమస్తే సదాభీష్టపాణే. 19

మహోశక్తిని చేతధరించినవాడా! నీకు నమస్కారము. నమస్కారము. ప్రకాశించు వజ్రాయుధము చేతిలో గలవాడా! నీకు నమస్కారము. నీకు నమస్కారము. నడుమును నుంచుకొన్న చేయిగలవాడా! నీకు నమస్కారము. నీకు నమస్కారము. ఎల్లవేళలా కోరినకోర్కెలు నేరవేరు నట్లు చేయుచూపు వాడా! నీకు నమస్కారము. నీకు నస్కారము.



నమస్తే నమస్తే మహాశక్తిధారిన్, నమస్తే సురాణాం
మహాసౌఖ్యదాయిన్,
నమస్తే సదా కుక్కుటేశాగ్నికేతాస్సమస్తాపరాధం విభో
మే క్షమస్వ. 20

మహాశక్తిని ధరించిన వాడా! నీకు నమస్కారము. నమస్కారము, దేవతలకు గొప్ప సుఖమునిచ్చిన (నిచ్చు)వాడా! నీకు నమస్కారము, ఓ కోడికి ప్రభూ! అగ్నిని పతాకముపై గలవాడా! ఎల్లప్పుడు నీకు నమస్కారము. సర్వవ్యాపకుడా! నా అపరాధములన్నింటినీ క్షమింపుము.

కుమారాత్పరం కర్మయోగం న జానే, కుమారాత్పరం
కర్మశీలం న జానే,
య ఏకో మునీనాంహృదబ్జాధివాసశ్శివాంకం సమారుహ్య
సత్పీఠకల్పమ్ 21

మునుల హృదయపద్మములందు నెలకొని ఉన్న ఒక్కడు, చక్కని ఆసనము వంటిదిగా నున్న శివుని ఒడి చేరియున్న కుమారస్వామిని తప్ప వేరొక కర్మయోగము నెరుగను. కుమారస్వామి కన్నవేరొక కర్మాచరణనెరుగను.

విరించాయ మంత్రోపదేశం చకార ప్రమోదేన సోఽయం
తనోతు శ్రియం మే
యమాహుః పరం వేదశూరేషు ముఖ్యం సదా యస్య
శక్త్యా జగద్భీత భీతా 22

బ్రహ్మకు మంత్రమునుపదేశించినవాడు సంతోషముతో నాకు సంపదను విస్తరింపచేయు గాక! వేదవేత్తలందు ప్రముఖునిగా అతనిని పేర్కొందురు. అతని శక్తిచే ప్రపంచమంతయూ మిక్కిలి భయమును కలిగి యున్నది. (కట్టు తప్పుటకు భయపడుచున్నది).

యమాశ్రిత్య దేవాః స్థిరం స్వర్గపాలా
స్సదోంకారరూపం చిదానందమీడే.
గుహస్తోత్రమేతత్ కృతం తారకారేః
భుజంగప్రయాతేన హృద్యేన కాంతమ్. 23

దేవతలు అతనినాశ్రయించి స్థిరముగా స్వర్గమునకు పాలకులైనారు. ఓంకారస్వరూపుడు, జ్ఞాన, ఆనందమూర్తియైన ఆ స్వామిని ఎల్లవేళలా స్తుతించుచున్నాను. తారకాసురునకు శత్రువైన గుహుని ఈ స్తోత్రము హృదయములను హత్తుకొను 'భుజంగ ప్రయాత వృత్తము'లో మనోహరముగా రచించబడినది.

జనా యే పఠంతే(తి) మహాభక్తియుక్తాః
ప్రమోదేన సాయం ప్రభాతే విశేషః
స్వజన్మర్క్షయోగే యదా తే, రుదాంతా
మనోవాంఛితాన్ సర్వకామాన్ లభన్తే 24



గొప్ప భక్తికలవారై జనులెవరు సంతోషముతో సాయం కాలమున, విశేషించి ప్రాతః కాలమున, తమ జన్మ నక్షత్రమునాడు ఈ స్తోత్రమును చదువుచున్నారో, దుఃఖములంతమైన వారై వారు తమ మనస్సులందు కోరుకున్న కోరికలన్నింటినీ సిద్ధింప చేసుకొనుచున్నారు.



ప్రజ్ఞావివర్ధన స్తోత్రమ్

స్కందఉవాచ:

యోగీశ్వరో మహాసేనః కార్తికేయోఽగ్నినందనః
స్కందః కుమారః సేనానీః స్వామీ శంకరసంభవః 1

గాంగేయస్తామ్రచూడశ్చ బ్రహ్మచారీ శిఖిధ్వజః
తారకారిరుమాపుత్రః క్రౌంచారిశ్చ షడాననః 2

శబ్దబ్రహ్మ సముద్రశ్చ సిద్ధః సారస్వతో గుహః
సనత్కుమారో భగవాన్ భోగమోక్షఫలప్రదః 3

శరజన్మా గణాధీశః పూర్వజో ముక్తిమార్గకృత్
సర్వాగమప్రణేతా చ వాంఛితార్థప్రదర్శనః 4

అష్టవింశతినామాని మదీయానీతి యః పఠేత్
ప్రత్యూషే శ్రద్ధయా యుక్తో మూకో వాచస్పతిర్భవేత్ 5

మహామంత్రమయానీతి మమ నామానుకీర్తనమ్
మహాప్రజ్ఞామవాప్నోతి నాత్ర కార్యా విచారణా 6

(ఇతి శ్రీరుద్రయామలే ప్రజ్ఞావివర్ధనాఖ్యమ్ శ్రీమత్కార్తికేయ స్తోత్రం)

(తెలివితేటలను వృద్ధిచేసే మహిమాన్విత స్తోత్రమిది.

శ్రీ సుబ్రహ్మణ్య అష్టకమ్

ఆదిత్యవిష్ణువిఘ్నేశరుద్రబ్రహ్మమరుద్గణాః,
లోకపాలాస్సర్వదేవాశ్చరాచరమిదం జగత్. 1

సర్వం త్వమేవ బ్రహ్మైవ అజమక్షరమద్వయమ్,
అప్రమేయం మహాశాంతమచలం నిర్వికారకమ్. 2

నిరాలంబం నిరాభాసం సత్తామాత్రమగోచరమ్,
ఏవం త్వాం మేధయా బుద్ధ్యా సదా పశ్యంతి సూరయః. 3

ఏవమజ్ఞానగాఢాంధతమోపహతచేతసః,
న పశ్యంతి తథా మూఢాః సదా దుర్గతిహేతవే. 4



విష్ణ్వాదీని స్వరూపాణి లీలాలోకవిడంబనమ్,
కర్తుముద్యమ్య రూపాణి వివిధాని భవంతి చ. 5

తత్తదుక్తాః కథాస్సమ్యక్ నిత్యసద్గతిప్రాప్తయే,
భక్త్యా శ్రుత్వా పఠిత్వా చ దృష్ట్వా సంపూజ్య శ్రద్ధయా. 6

సర్వాన్కామానవాప్నోతి భవదారాధనాత్ఖలు,
మమ పూజామనుగ్రాహ్య సుప్రసీద భవానఘ. 7

చపలం మన్మథవశమమర్యాదమసూయకమ్,
వంచకం దుఃఖజనకం పాపిష్ఠం పాహి మాం ప్రభో. 8

సుబ్రహ్మణ్యస్తోత్ర మిదం యే పఠంతి ద్విజోత్తమాః,
తే సర్వే ముక్తిమాయాంతి సుబ్రహ్మణ్యప్రసాదతః. 9

ఇతి శ్రీ సుబ్రహ్మణ్యస్తోత్రమ్